క్లుప్తంగా

రేణుకా ఎల్లమ్మకు కుంకుమ పూజలు



ప్రత్యేక అలంకరణలో రేణుకా ఎల్లమ్మ

కనగల్ : దర్వేశిపురం రేణుకా ఎల్లమ్మ ఆలయంలో శుక్రవారం అమ్మవారిని అర్చకులు ప్రత్యేకంగా అలంకరించి పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ చీదేటి వెంకట్‌రెడ్డి, ఈఓ అంబటి నాగిరెడ్డి పాల్గొన్నారు.

సాక్షి ఫొటోగ్రాఫర్‌కు సన్మానం



భజరంగ్‌ను సన్మానిస్తున్న వాకర్స్ అసోసియేషన్ సభ్యులు

రామగిరి(నల్లగొండ): ఇటీవల జాతీయ ఫొటో గ్రఫీ పోటీల్లో బంగారు పతకం పొందిన సాక్షి ఫొటో జర్నలిస్ట్ కంది భజరంగ్ ప్రసాద్‌ను ఎన్జీ కాలేజీ వాకర్స్ అసోసియేషన్, నిత్య యోగా సాధకుల ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బండారు ప్రసాద్ ఫ్రాన్స్ దేశస్తుడు అడ్రైయిన్ సిలేరియర్, వాకర్స్ అసోసియేషన్ గౌరవ సలహాదారు గుండ బోయిన లింగయ్య, పసల శౌరయ్య, చింతపల్లి వెంకన్న, భావన శ్రీనివాసరావు, రాపోలు వెంకటేశ్వర్లు, సింగం ప్రవీణ్, రవీందర్‌రెడ్డి, రమేష్, భూషణ్, శ్రీనివాస్ నారాయణరెడ్డి, రవికాంత్, శంకర్ పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

కనగల్: మండలంలోని పర్వతగిరి గ్రామానికి చెందిన చనగాని భిక్షం ఇటీవల తాటి చెట్టుపై నుంచి పడి మృతి చెందాడు. శుక్రవారం ఆయన కుటుంబాన్ని కౌండిన్య అసోసియేషన్ ఆఫ్ నార్త్ అమెరికా ట్రస్ట్ సభ్యులు బలుగూరి వెంకన్నగౌడ్ పరామర్శించి రూ 20 వేల ఆర్థిక సాయం అందజేశారు.

శాలిగౌరారం: ఇటీవల రైలు కిందపడి ఆత్మహత్యకు పాల్పడిన మండల కేంద్రానికి చెందిన బండారు మహేశ్ కుటుంబానికి శుక్రవారం పలువురు ఆర్థిక సహాయం అందజేశారు. శాలిగౌరారం లయన్స్‌క్లబ్ ఆధ్వర్యంలో రూ.21,500, పీఆర్‌టీయూ ఆధ్వర్యంలో రూ.22,300, శాలిగౌరారం జెడ్పీహెచ్‌ఎస్ 2009–18 పూర్వ ఉపాధ్యాయులు రూ.20 వేలు, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ బొల్లేపల్లి స్వామి రూ.10 వేలు, బండారు లింగయ్య కుటుంబం రూ.10 వేలు, బండారు బక్క రాములు కుటుంబీకులు రూ.10 వేలు, శాలిగౌరారం జెడ్పీహెచ్‌ఎస్ 2004–05 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.12,500, 2010–11 ఎస్సెస్సీ బ్యాచ్ విద్యార్థులు రూ.12,500 అందజేశారు.

స్టీల్ వాటర్ బాటిళ్ల పంపిణీ



బాటిళ్లతో విద్యార్థులు

కేతేపల్లి: మండల కేంద్రంలోని సెయింట్ ఎలిజబెత్ ప్రాథమికోన్నత పాఠశాల విద్యార్థులకు స్థానికుడు, పాఠశాల పూర్వ విద్యార్థి అవ్వారి అంథోని సమకూర్చిన వంద స్టీల్ వాటర్ బాటిళ్లను శుక్రవారం పాఠశాల కరస్పాండెంట్ సుపీరియర్ సిస్టర్ సుందరి పంపిణీ చేశారు. హెచ్‌ఎం సిస్టర్ క్యాథరిన్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో మండల మాజీ కోఆప్షన్ సభ్యుడు అవ్వారి శౌరయ్య, ఆరోగ్యయ్య, ఎ.ప్రవీణ్, బయ్య అంజయ్య, ఎ.శేఖర్, ఉపాధ్యాయినులు పసల అరోగ్యమేరి, అరుణ, ఎలిజబెత్, సుజాత, నిర్మల, విజయరాణి తదితరులు పాల్గొన్నారు.

మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దు

కట్టంగూర్ : విద్యార్థులు మాదక ద్రవ్యాలకు బానిసలు కావొద్దని డీవైఎఫ్‌ఐ జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాటి సుధాకర్ అన్నారు. శుక్రవారం చెర్వుఅన్నారం ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు డీవైఎఫ్‌ఐ, ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాలు, డ్రగ్స్, గంజాయి, బెట్టింగ్ యాప్స్ నివారణపై అవగాహన కల్పించారు.హెచ్‌ఎం రమ, పంచాయతీ కార్యదర్శి మామిడి ఉపేందర్, మాజీ సర్పంచ్ నంద్యాల చైతన్యనర్సిరెడ్డి, ఉపాధ్యాయులు ఉన్నారు.

ఎరువుల సరఫరాలో విఫలం

కట్టంగూర్ : రైతులకు సకాలంలో ఎరువులు సరఫరా చేయడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమయ్యాయని సీపీఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో జరిగిన మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. సీపీఎం మండల కార్యదర్శి పెంజర్ల సైదులు, మురారి మోహన్, ఊట్కూరి యాదయ్య, జాల రమేష్, మాద సైదులు, గుడుగుంట్ల రామకృష్ణ, రవీంద్రాచారి, సుజాత, శ్రీను పాల్గొన్నారు.

'ఉపాధి' పనుల జాతర ప్రారంభం



నకిరేకల్ : గొల్లగూడెంలో పంచాయతీ కార్యాలయ నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం

నకిరేకల్ : నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలపడమే తన ధ్యేయమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. ఊరూరా పనుల జాతర కార్యక్రమంలో భాగంగా నకిరేకల్ మండలం గొల్లగూడెంలో రూ.20 లక్షల నిధులతో చేపట్టిన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసిమాట్లాడారు. అనంతరం గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ ప్రారంభించారు. కడపర్తి గ్రామంలో రూ.12 లక్షల నిధులతో నిర్మిస్తున్న అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీడీఓ వెంకటేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ నాగులంచ వెంకటేశ్వరరావు, పంచాయితీరాజ్ డీఈ కొండయ్య, ఏఈ సంపత్‌కుమార్, ఉపాధి హామీ ఏపీఓ రమణయ్య, ఐసీడీఎస్ అధికారిణి అఫ్రాఅంజుమ్, సూపర్‌వైజర్ భవాని, పంచాయతీ కార్యదర్శులు కిరణ్, కోటమ్మ పాల్గొన్నారు.

కట్టంగూర్ మండలంలో..

కట్టంగూర్ : ఇస్మాయిల్‌పల్లి గ్రామంలో ఎన్‌ఆర్ ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతీ భవనానికి ఎమ్మెల్యే వేముల వీరేశం శంకుస్థాపన చేశారు. అనంతరం గ్రామంలో నూతన బోరు మోటారును ప్రారంభించారు. డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, మండల ప్రత్యేక అధికారి సతీష్, ఎంపీడీఓ పెరుమాళ్ల జ్ఞానప్రకాశ్‌రావు, ఎంపీఓ స్వరూపరాణి, పీఆర్ ఏఈ జలీల్, మాజీ జెడ్పీటీసీలు మాద యాదగిరి, సుంకరబోయిన నర్సింహ, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది సుక్కయ్య, ఏపీఓ రాంమోహన్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం

చిట్యాల: ఊరూరా పనుల జాతర కార్యక్రమం ద్వారా ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇస్తోందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. వట్టిమర్తి గ్రామంలో ఎన్‌ఆర్‌ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో గ్రామ పంచాయతీ భవన నిర్మాణ పనులకు, సుర్కంటిగూడెంలో రూ.8 లక్షలతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శుక్రవారం ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. డీఆర్‌డీఓ శేఖర్‌రెడ్డి, ఎంపీడీఓ జయలక్ష్మి, పంచాయతీ కార్యదర్శులు లింగస్వామి, పరమేష్, ఏఎంసీ చైర్మన్ నర్రా వినోదమోహన్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ ఏనుగు రఘుమారెడ్డి, వైస్ చైర్మన్ బొంతల అంజిరెడ్డి, కాటం వెంకటేశం, బుర్రి రవీందర్‌రెడ్డి, సాగర్ల నరేష్, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ పాల్గొన్నారు.

తిప్పర్తి మండలంలో..

తిప్పర్తి : పనుల జాతర కార్యక్రమంలో భాగంగా తిప్పర్తి బాలికల ఉన్నత పాఠశాలలో ఉపాధిహామీ నిధులతో నిర్మించనున్న ఇంకుడు గుంత నిర్మాణ పనులను మార్కెట్ చైర్మన్ జూకూరి రమేష్ ప్రారంభించారు. డీసీసీబీ డైరెక్టర్ పాశం సంపత్‌రెడ్డి, ఎంపీడీఓ సుధాకర్, మాజీ సర్పంచ్‌లు రొట్టెల రమేష్, జాకటి మోష, ప్రధానోపాధ్యాయురాలు అరుణశ్రీ, కార్యదర్శి నర్సింహస్వామి పాల్గొన్నారు.

గట్టుప్పల్ మండలంలో..

గట్టుప్పల్ : పనుల జాతరలో భాగంగా అధికారులు గట్టుప్పల్ మండలంలో నూతన పనులకు శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో తహసీల్దారు రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి, మాజీ సర్పంచ్ నామని జగన్నాథం, పంచాయతీ కార్యదర్శులు శివ, సైదులు, షఫీ, కృష్ణ, ఫీల్డ్ అసిస్టెంట్ ఖమ్మం శ్రీనివాస్, రైతులు, కూలీలు పాల్గొన్నారు



గట్టుప్పల్ : పశువుల కొట్టం పనులను ప్రారంభిస్తున్న అధికారులు

అంతంపేట గ్రామ సభ వాయిదా

గట్టుప్పల్ మండల పరిధిలోని అంతంపేట గ్రామంలో శుక్రవారం నిర్వహించిన ఉపాధి హామీ పనుల జాతర గ్రామసభలో నూతన గ్రామ పంచాయతీ కార్యాలయం నిర్మాణం, హెల్త్ సబ్ సెంటర్ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదన గ్రామస్తుల మధ్య ఏకాభిప్రాయం కుదరలేదు.

నాంపల్లి మండలంలో..

నాంపల్లి : మండలంలో ఉపాధిహామీ నూతన పనులను ఎంపీడీఓ రామకృష్ణశర్మ శుక్రవారం ప్రారంభించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ కార్యాలయం ప్రత్యేకాధికారి వాజిద్, ఎంపీఓ ఝున్సీ, ఏపీఓ వెంకటేశం, ఈసీ లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

మార్వాడీలకు వ్యతిరేకంగా బంద్

రామగిరి(నల్లగొండ): మర్వాడీల వ్యాపారాన్ని వ్యతిరేకిస్తూ శుక్రవారం నల్లగొండ పట్టణంలో మొబైల్ షాపుల యజమానులు తలపెట్టిన బంద్ ఉద్రిక్తంగా మారింది. మొబైల్ షాపులను బంద్ చేసి యజమానులు చేపట్టిన ర్యాలీని పోలీసులు అడ్డుకున్నారు. కొందరిని అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. ఈ సందర్భంగా మొబైల్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ నరేందర్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణలో హోల్‌సేల్ వ్యాపారాలు చేసే మార్వాడీలకు స్వాగతిస్తామని, స్థానిక వ్యాపారుల పొట్ట కొట్టడానికి వచ్చిన రిటైల్ వ్యాపారులను తరిమి కొడతామని హెచ్చరించారు. మార్వాడీల అరాచకాలను నియంత్రించాలని కోరుతూ పోలీస్ స్టేషన్‌లో వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ మురళీకృష్ణ, ఎండీ.అబ్దుల్ సమీ, ఖలీమ్, కరుణాకర్‌రెడ్డి, మండడి రాంరెడ్డి, అజీజ్ తదితరులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి: ఓయూ జేఏసీ పిలుపు మేరకు నార్కట్‌పల్లి పట్టణంలో వర్తక వ్యాపారస్తుల సంఘం అధ్యక్షుడు బోడ వెంకన్న ఆధ్వర్యంలో అన్ని రకాల వ్యాపారస్తులు స్వచ్ఛందంగా దుకాణాలను బంద్ చేశారు. మన ఊరు–మన దుకాణం అనే నినాదంతో నిరసన ర్యాలీ చేపట్టారు. కార్యక్రమంలో కొప్పు అంజన్, బోయపల్లి శ్రవణ్,, పసునూరి శివరాం, గజ్జెల వెంకట్, పల్లెర్ల నాగరాజు, మహేందర్, శ్రీను, జెల్లి దశరథ, ఉపేందర్, లింగస్వామి, సంతోష్, సత్యం, నాగరాజు, శ్రీనివాస్‌రెడ్డి, సంతోష్, రమేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నకిరేకల్ : మార్వాడీలు తెలంగాణ నుంచి గోబ్యాక్ అంటూ నకిరేకల్ పట్టణంలో వివిధ వర్తక వ్యాపారులు, తాపీ మేస్త్రీలు, సూతారిలు శుక్రవారం నిరసన ప్రదర్శన చేశారు. స్థానిక వ్యాపారులను ప్రోత్సహించాలంటూ నినాదాలు చేశారు.

చిట్యాల: మార్వాడి గోబ్యాక్ అంటూ చిట్యాలలో వివిధ వర్గాలకు చెందిన పలువురు వ్యాపారస్తులు శుక్రవారం నిరసన ర్యాలీ నిర్వహించారు. నిరసన ర్యాలీ ప్రదేశానికి చిట్యాల పోలీసులు చేరుకుని వారిని అదుపులోకి తీసుకున్నారు. అనంతరం వ్యక్తిగత పూచీకత్తుపై విడుదల చేశారు.

కట్టంగూర్ : మార్వాడీ గో బ్యాక్ అంటూ వ్యాపారస్తులు ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టిన బంద్ కట్టంగూర్‌లో విజయవంతమైంది. దుకాణదారులు, వ్యాపారుస్తులు స్వచ్ఛందంగా దుకాణాలను మూసివేసి మార్వాడీ గో బ్యాక్ అంటూ మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. గుడిపాటి శివ, గంగాధర్, సూరిశెట్టి వెంకటేశ్వర్లు, వెంకన్న, గోపాల్‌రెడ్డి, తొట్ల రవి, మద్దెల గణేశ్, మహేష్ పాల్గొన్నారు.

నాంపల్లి : గో బ్యాక్ మార్వాడీల నినాదాలతో నాంపల్లి మండల కేంద్రంలో నిర్వహించిన బంద్ విజయవంతమయింది. వ్యాపారస్తులు వస్త్ర, కిరాణం దుకాణాలు బంద్ పాటించారు.



నల్లగొండ పట్టణంలో ఎస్ఐ సైదులుకు వినతి పత్రం అందజేస్తున్న యూనియన్ నాయకులు



నార్కట్‌పల్లి: ర్యాలీ నిర్వహిస్తున్న వ్యాపారులు

బీజేపీ నాయకుల ముందస్తు అరెస్ట్

నకిరేకల్ : సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న నకిరేకల్‌లోని బీజేపీ నాయకులను శుక్రవారం ఉదయం పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో పల్స శ్రీనివాస్‌గౌడ్, బీజేపీ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్, జిల్లా డాకయ్య, కాడింగ్ నాగరాజు, గట్టు శ్రీకాంత్, కారింగుల యాదగిరి ఉన్నారు.

చిట్యాల: సెక్రటేరియట్ ముట్టడికి వెళ్లకుండా చిట్యాల పట్టణానికి చెందిన పలువురు బీజేపీ నాయకులను శుక్రవారం చిట్యాల పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయివారిలో బీజేపీ జిల్లా నాయకుడు చికిలంమెట్ల అశోక్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు కూరెళ్ళ శ్రీను, పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్‌గౌడ్, జయారపు రామకృష్ణ తదితరులున్నారు.

చండూరు : సచివాలయ ముట్టడికి వెళ్తున్న మండలంలోని బీజేపీ నాయకులను స్థానిక పోలీసులు శుక్రవారం ముందస్తుగా అరెస్టు చేశారు. బీజేపీ నాయకుల అరెస్టును పిన్నింటి నరేందర్‌రెడ్డి, చండూరు పట్టణ అధ్యక్షుడు పందుల సత్యంగౌడ్ ఖండించారు.

కేతేపల్లి: సచివాలయ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమవుతున్న బీజేపీ మండల నాయకులను శుక్రవారం ఉదయం కేతేపల్లి పోలీసులు ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అరెస్టయిన వారిలో బీజేపీ జిల్లా మాజీ ఉపాధ్యక్షురాలు ఎ.అనిత, నాయకులు టి.నర్సింహాచారి, సమ్మెట విజయలక్ష్మి, రాఘవ, వి.నాగయ్య తదితరులు ఉన్నారు.

మునుగోడు: బీజేపీ నాయకులు సచివాలయ ముట్టడికి తరలివెళ్లకుండా మునుగోడు పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్ట్ చేశారు. అరెస్టయిన వారిలో బీజేపీ మండల అధ్యక్షుడు పెంబళ్ల జానయ్య, మాదగోని నరేందర్‌గౌడ్, పందుల యాదయ్య, అనిల్, పెరమాళ్ల రాము ఉన్నారు.

గట్టుప్పల్ : చలో సెక్రటేరియట్ కార్యక్రమానికి తరలిపోకుండా స్థానిక బీజేపీ నాయకులను గట్టుప్పల్ పోలీసులు ముందస్తుగా అరెస్ట్ చేసి స్టేషన్‌లో ఉంచారు. అరెస్టయినవారిలో స్థానిక నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

రోడ్డు నిర్మాణం పూర్తి చేయాలని రాస్తారోకో



రాస్తారోకో చేస్తున్న బీజేపీ నాయకులు

నార్కట్‌పల్లి: నార్కట్‌పల్లిలో మునుగోడు చౌరస్తా నుంచి అమ్మనబోలు చౌరస్తా వరకు అసంపూర్తిగా ఉన్న రోడ్డు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ నాయకులు శుక్రవారం నల్లగొండ చౌరస్తాలో రాస్తారోకో చేశారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు మైల నరసింహ, మండల అధ్యక్షుడు మేడబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ శాసన సభ ఎన్నికల ముందు నార్కట్‌పల్లిలో అమ్మనబోలు చౌరస్తా నుంచి మునుగోడు చౌరస్తా వరకు రోడ్డు విస్తరణ పనులు చేపట్టి నేటికీ అసంపూర్తిగా ఉండటంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. అనంతరం తహసీల్దార్ వెంకటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో పాల్వాయి భాస్కర్‌రావు, నడింపల్లి శ్రవణ్‌కుమార్, మునుకుంట్ల గణేశ్, కొరివి శంకర్, మల్లెబోయిన రమేష్, వీరయ్య, నోముల నాగరాజు, సత్తయ్య, శ్రీకాంత్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

ముమ్మరంగా పైప్ లైన్ పనులు

సాక్షి ఎఫెక్ట్

నకిరేకల్ : మున్సిపాలిటీ పరిధిలో అమృత్ 2.0 పథకం కింద చేపట్టిన ఓవర్ హెడ్ ట్యాంక్‌ల పైప్‌లైన్ నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయి. ఈ నెల 5వ తేదీన సాక్షి దిన పత్రికలో నత్తడకన ట్యాంక్‌ల నిర్మాణం అనే శీర్షికతో కథనం ప్రచురితమైంది. స్పందించిన అధికారులు ట్యాంక్‌లు పైప్‌లైన్ నిర్మాణ పనులు వేగవంతం చేశారు.



పైప్‌లైన్ కోసం గుంత తీస్తున్న జేసీబీ

ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు



నల్లగొండలోని ముత్యాలమ్మ ఆలయంలో పూజలో పాల్గొన్న అబ్బగోని రమేష్‌గౌడ్

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రామగిరి ముత్యాలమ్మ ఆలయంలో శ్రావణమాసం ఆఖరి శుక్రవారం సందర్భంగా ప్రధాన అర్చకుడు ఎలిజాల అంజయ్య, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్‌గౌడ్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వందలాది మంది భక్తులు అమ్మవారికి బోనాలు సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ వేడుకల్లో నాగరాజు, చంద్రకళ, మానస, మునాసు వెంకన్న, ఎం.ప్రసన్న, సుమతమ్మ, పవన్, అంజన్, వాసు సత్యనారాయణ, వినయ్, మణికుమార్, మానస, కృష్ణయ్య, రాము, కీర్తి తదితరులు పాల్గొన్నారు.

శ్రావణమాసోత్సవాల్లో ఎమ్మెల్యే దంపతులు

చిట్యాల: శ్రావణ మాసోత్సవాల్లో భాగంగా చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గ ఆలయంలో నిర్వహించిన పూజలో ఎమ్మెల్యే వేముల వీరేశం –పుష్ప దంపతులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీకనకదుర్గ విగ్రహానికి 108 లీటర్ల పాలతో నిర్వహించారు. ఆలయ చైర్మన్ మారగోని ఆంజనేయులుగౌడ్ , మున్సిపల్ మాజీ చైర్మన్ కోమటిరెడ్డి చినవెంకట్‌రెడ్డి, డీసీసీ కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుడిపాటి లక్ష్మీనర్సింహ, పట్టణ అధ్యక్షుడు జడల చినమల్లయ్య, వనమా వెంకటేశ్వర్లు, పాటి మాధవరెడ్డి పాల్గొన్నారు.

ఘనంగా చౌడమ్మ, పెద్దమ్మతల్లి బోనాలు



చిట్యాల : బోనాల వేడుకల్లో పాల్గొన్న గ్రామస్తులు

చిట్యాల: చౌడమ్మ, పెద్దమ్మతల్లి బోనాల వేడుకలను చిట్యాల పట్టణంలో యాదవ కులస్తులు శుక్రవారం నిర్వహించారు. బోనాలను గ్రామ శివారులోని ఆలయాల్లో సమర్పించి, మొక్కులు మొక్కున్నారు.

సౌమ్య విద్యామందిర్‌లో..

చిట్యాల మండలంలోని చిన్నకాపర్తి గ్రామంలో గల సౌమ్య విద్యామందిర్‌లో బోనాల వేడుకలను విద్యార్థులు నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ బొడిగె రవీందర్, ప్రిన్సిపాల్ బొడిగె విజయ్‌కుమార్, ఉపాధ్యాయులు బొడిగె వాణి, రుద్రారపు లావణ్య, ఈరమల్ల లూసిక, వేణు, స్వాతి, రాజేశ్వరి, యాదగిరి, హర్షిణి పాల్గొన్నారు.

పేస్కేల్ అందించాలని వినతి

మునుగోడు: తమకు పేస్కేల్ అందించాలని కోరుతూ ఈజీఎస్ సిబ్బంది శుక్రవారం పంచాయతీరాజ్ డిప్యూటీ కమిషనర్ డి.రవీందర్‌రావుకు మునుగోడులో వినతి పత్రం అందజేశారు. ఇన్‌చార్జ్ ఏపీఓ నాగరాజు, ఈసీ మల్లేష్, టెక్నికల్ అసిటెంట్లు అలివేలు, నవనీత, నర్సింహ పాల్గొన్నారు.

వేడుకలు ప్రశాంతంగా జరుపుకోవాలి

కేతేపల్లి: గణపతి నవరాత్రి ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలని శాలిగౌరారం సీఐ కొండల్‌రెడ్డి సూచించారు. శుక్రవారం కేతేపల్లిలోని పోలీస్‌స్టేషన్‌లో ఉత్సవ కమిటీ సభ్యులతో ఆయన మాట్లాడారు. ఎస్ఐ సతీష్, నాయకులు చల్ల కృష్ణారెడ్డి, జాల వెంకట్‌రెడ్డి, ఎస్‌కే.లతీఫ్, టి.నర్సింహాచారి, కుక్కముడి వెంకన్న, అంజయ్య పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక వరలక్ష్మీ వ్రతాలు



నల్లగొండ పట్టణంలోని ఆలయంలో కుంకుమ పూజలో పాల్గొన్న మహిళలు

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని షేర్ బంగ్లా సంతోషిమాత ఆలయంలో శ్రావణ శుక్రవారం సందర్భంగా మహిళలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించారు. మహిళా భక్తులు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు, కుంకుమ పూజలు ఆచరించారు. అనంతరం ఒడి బియ్యం సమర్పించారు. కార్యక్రమంలో ఆలయ పూజారి మోహనశర్మ, భక్తులు పాల్గొన్నారు.

సరస్వతి శిశు మందిర్‌లో..

రామగిరి(నల్లగొండ): నల్లగొండ పట్టణంలోని రవీంద్రనగర్‌లో గల శ్రీ సరస్వతి శిశు మందిర్‌లో శ్రావణమాసం చివరి శుక్రవారం రోజు సామూహిక వరలక్ష్మీ వ్రతాలు నిర్వహించారు. కార్యక్రమంలో డాక్టర్ సుచరిత, ఆర్‌ఎస్‌ఎస్ విభాగ్ ప్రచారక్ కాసం సత్యనారాయణ, సత్యం, సమితి సభ్యులు దోసపాటి శ్రీనివాస్, పల్లెర్ల యాదగిరి, ప్రబంధకారిని కమిటీ సభ్యులు గోవింద సుధాకర్, తిరందాసు లక్ష్మీనారాయణ, గుత్తా రవీంద్రనాథ్, నేలపట్ల రవికుమార్, పాఠశాల ప్రధాన మాతాజీ సంధ్య, వైదిక పురోహితులు శ్రీకాంత్ శర్మ పాల్గొన్నారు.

కేతేపల్లి: శ్రావణ మాసం చివరి శుక్రవారాన్ని పురస్కరించుకుని మండలంలోని ఉప్పలపహాడ్ వద్ద బంగారు మైసమ్మ ఆలయంలో మహిళలు వరలక్ష్మి పూజలు చేశారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి సహస్రనామార్చన, కుంకుమార్చన, మంగళహారతి తదితర పూజలు చేశారు.

కమీషన్‌ల దందాతోనే యూరియా కొరత

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్‌రెడ్డి

నల్లగొండ టూటౌన్ : పదేళ్ల నుంచి రాని యూరియా కొరత ఇప్పుడు ఎందుకు వచ్చిందని, మంత్రుల కమీషన్ల దందా కారణంగానే యూరియా కొరత వచ్చిందని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ నాగం వర్షిత్‌రెడ్డి అన్నారు. రైతులకు సరిపడా యూరియా అందుబాటులో ఉంచాని డిమాండ్ చేస్తూ బీజేపీ కిసాన్ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం నల్లగొండ కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేపట్టారు. అనంతరం పలు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరేట్ ఏఓ మోతీలాల్‌కు అందజేశారు. ఈ సందర్భంగా వర్షిత్‌రెడ్డి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా యూరియా దొరకక రైతులు నానా అవస్థలు పడుతున్నారని, అక్కడక్కడా ఆందోళనలు, రాస్తారోకోలు చేస్తున్నా కాంగ్రెస్ ప్రభుత్వం పట్టించుకోడంలేదన్నారు. రైతులను రోడ్డు మీద నిలబెట్టిన వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు సిగ్గు పడాలన్నారు. జిల్లా మంత్రులకు కమీషన్ల మీద ఉన్న సోయి రైతాంగం మీద లేదన్నారు. కిసాన్‌మోర్చా జిల్లా అధ్యక్షుడు గుర్రం వెంకట్‌రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పార్టీ సీనియర్ నేత గోలి మధుసూదన్‌రెడ్డి, బసవ పాపయ్యగౌడ్, రాష్ట్ర నాయకులు కన్మంతరెడ్డి శ్రీదేవిరెడ్డి, వీరెల్లి చంద్రశేఖర్, మరుపల్లి అంజయ్యయాదవ్, భవనం మధుసూదన్‌రెడ్డి, నూకల వెంకట్ నారాయణరెడ్డి, చలమల్ల సీతారామారెడ్డి, గుండా నవీన్‌రెడ్డి, పోతెపాక లింగస్వామి, పకీరు మోహన్ రెడ్డి, మిర్యాల వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.



నల్లగొండలోని కలెక్టరేట్ ఎదుట ఆందోళన చేస్తున్న బీజేపీ, కిసాన్ మోర్చా నాయకులు

సంక్షిప్త సమాచారం

◆ ప్రకృతి ఆరాధన తీజ్

నల్లగొండ టూటౌన్: ప్రకృతి ఆరాధన తీజ్ అని ఎంజీ యూనివర్సిటీ వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అన్నారు. శుక్రవారం యూనివర్సిటీ ఆవరణలో బంజరాల సంప్రదాయ పండుగలో వీసీ పాల్గొన్న అనంతరం మొక్క నాటి మాట్లాడారు. కార్యక్రమంలో జిల్లా అదనపు సెషన్స్ న్యాయమూర్తి డి.దుర్గాప్రసాద్, రిజిస్ట్రార్ అల్వాల రవి, మద్దిలేటి, రమేష్, ప్రేమ్‌సాగర్, అధ్యాపకులు పాల్గొన్నారు.

◆ తపస్ సభ్యత్వ నమోదు

నార్కట్‌పల్లి: మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో శుక్రవారం తపస్ సభ్యత నమోదు కార్యక్రమాన్ని తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్) జిల్లా ప్రధాన కార్యదర్శి బత్తిని భాస్కర్‌గౌడ్ ప్రారంభించారు. మర్యాద అమృతారెడ్డి, సంఘం మండల అధ్యక్షుడు పల్లగొర్ల విష్ణు, ప్రధాన కార్యదర్శి కుమ్మరి కుంట్ల శ్రీనివాస్, మునుగోడు మండల అధ్యక్షుడు మిర్యాల మురళి పాల్గొన్నారు.

కుల వివక్ష తగదు

చిట్యాల: కులాంతర వివాహాలు చేసుకుంటే సామాజిక బహిష్కరణ చేసి కుల వివక్షకు గురిచేయడాన్ని ఖండిస్తున్నామని కేవీపీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పాలడుగు నాగార్జున అన్నారు. చిట్యాలలో దళితులపై సామూహిక బహిష్కరణ చేయడంపై శుక్రవారం పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన అనంతరం మాట్లాడారు. కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ఒంటెపాక కృష్ణ, చిట్యాల మండల కార్యదర్శి బొడ్డు బాబురావు, ఎల్లేష్, మల్లేష్, వెంకటేశ్వర్లు, రమేష్, వెంకన్న, నాగరాజు పాల్గొన్నారు.

పెండింగ్ క్లయిమ్‌లు చెల్లించాలి

నల్లగొండ టౌన్: నిర్మాణ రంగంలో పనిచేస్తున్న కార్మికుల పెండింగ్ క్లెయిమ్స్ పరిష్కరించాలని సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి సీహెచ్ లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం నల్లగొండలోని దొడ్డి కొమరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన సీఐటీయూ సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఏబీవీపీ నాయకుల అరెస్ట్ దుర్మార్గం

నల్లగొండ టూటౌన్ : ఏబీవీపీ ఎలాంటి కార్యక్రమాలకు పిలుపు ఇవ్వకుండానే ఏబీవీపీ నాయకులను అక్రమంగా అరెస్ట్ చేయడం దుర్మార్గమని ఎంజీయూ ఏబీవీపీ అధ్యక్షుడు హనుమాన్ అన్నారు. మార్వాడి గో బ్యాక్ కార్యక్రమానికి ఏబీవీపీకి ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. అరెస్టయిన వారిలో యూనివర్సిటీకి చెందిన ఏబీవీపీ నాయకులు మోహన్, వెంకటేష్, రాజేష్, ఉన్నారు.

మదర్ థెరిస్సా విగ్రహం ఆవిష్కరణ

రామగిరి(నల్లగొండ): పట్టణంలోని రామగిరి మదర్‌థెరిస్సా హోమ్‌లో థెరిస్సా విగ్రహాన్ని శుక్రవారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో సిస్టర్స్ రమ్య, గాబ్రియేల్, అడ్లెడ్, జాయిస్ మేరి, ప్రభాషిణి, రామగిరి విచారణ గురువు ఫాదర్ బాలరాజు, డాన్ బోస్కొ సుపీరియర్ బాలశౌరిరెడ్డి, ఫాదర్ ప్రతాప్, ఝెహోనా, రవి, ముత్తయ్య, ప్రసాద్ పాల్గొన్నారు.

ఇంటి నిర్మాణానికి స్థల పరిశీలన

శాలిగౌరారం: మండలంలోని ఇటుకులపహాడ్ గ్రామంలో దివ్యాంగులైన అక్కాతమ్ముడు జిల్లోజు పూలమ్మ, జిల్లోజు రాములుకు ఇందిరమ్మ ఇంటి నిర్మాణం కోసం తహసీల్దార్ జమీరుద్దీన్ శుక్రవారం గ్రామంలోని ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ఆయన వెంట స్థానిక పంచాయతీ కార్యదర్శి రాజేందర్‌రెడ్డి, సుల్తాన్ యల్లయ్య, అక్కెనపల్లి శ్రీరాములు, బయ్య వీరయ్య, నర్సయ్య ఉన్నారు.

ఆదర్శ పాఠశాల తనిఖీ

కేతేపల్లి: కొర్లపహాడ్ గ్రామంలో గల ఆదర్శ పాఠశాలను, కేతేపల్లిలోని ఎస్సీ బాలుర వసతి గృహాన్ని శుక్రవారం మండల ప్రత్యేక అధికారి జె.హరీష్ తనిఖీ చేశారు. అనంతరం ఇప్పలగూడెం గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలను పరిశీలించారు. ఆయన వెంట ఎంపీడీఓ బి.శ్రీనివాసరావు, ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ మమత తదితరులు ఉన్నారు.

గట్టుప్పల్ : మండల కేంద్రంలోని గిరిజన బాలుర వసతి గృహాన్ని చండూరు ఆర్డీఓ శ్రీదేవి శుక్రవారం సందర్శించారు. ఆమె వెంట తహసీల్దార్ రాములు, ఎంపీడీఓ మాధవరెడ్డి, కార్యదర్శి షఫీ ఉన్నారు

హాస్టల్‌లో వైద్య శిబిరం

చిట్యాల: మండలంలోని పెద్దకాపర్తి బీసీ హాస్టల్‌లో వెలిమినేడు పీహెచ్‌సీ వైద్యుడు డాక్టర్ ఉబ్బు నర్సింహ ఆధ్వర్యంలో శుక్రవారం వైద్యశిబిరం నిర్వహించారు. విద్యార్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో హాస్టల్ వార్డెన్ ఏ.నర్సింహరాజు, సీహెచ్‌ఓ శ్రీనివాసచక్రవర్తి, హెల్త్ సూపర్‌వైజర్ లక్ష్మి, ఏఎన్ఎంలు పార్వతి, అండాలు పాల్గొన్నారు.

ఫుడ్ ఫెస్టివల్

కనగల్: మండల కేంద్రంలోని ఎస్‌ఏపీఎం మోడల్ స్కూల్లో శుక్రవారం పీఎంశ్రీ, ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్‌లో భాగంగా ఫుడ్ ఫెస్టివల్ నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రకాల వంటకాలను తయారు చేసి విద్యార్థులకు వడ్డించారు. అనంతరం వ్యాసరచన, పోస్టర్ మేకింగ్ పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు వజీహ, తబుసుమ్, రాధిక, వరలక్ష్మి, రాజేందర్, లుర్దురెడ్డి, రాజు, విద్యార్థులు పాల్గొన్నారు.

ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం లాభదాయకం

చండూరు : రైతులు ఆధునిక పద్ధతుల్లో వ్యవసాయం చేయడం లాభదాయకమని ఏఈఓ పవన్ అన్నారు. శుక్రవారం పుల్లెంల,, ఇడికూడ గ్రామాల్లో ఆయన పర్యటించి రైతులకు ఆధునిక వ్యవసాయ విధానాలను వివరించారు. డ్రోన్ స్ప్రేయర్‌తో పత్తి మందు చల్లుతున్న రైతుతో మాట్లాడి.. వారు అనుసరిస్తున్న విధానాలపై చర్చించారు. కార్యక్రమంలో రైతులు జాని, రాములు, గోపాల్, వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

నిధుల దుర్వినియోగంపై విచారణ

తిప్పర్తి : తిప్పర్తి ఉన్నత పాఠశాల, ఇండ్లూర్ యూపీఎస్ పీఎంశ్రీ పథకానికి ఎంపికయ్యాయి. కాగా ఆయా పాఠశాలల్లో పీఎం శ్రీ నిధులు దుర్వినియోగం అయ్యాయని ఆరోపణలు రావడంతో అధికారులు శుక్రవారం విచారణ చేపట్టారు.

రోడ్డు వేయాలని వినతి

నార్కట్‌పల్లి: మండల కేంద్రంలోని చెరువు కట్ట ద్వారా మాండ్ర గ్రామానికి రోడ్డు వేయాలని కోరుతూ చౌటబావి, మాండ్ర, కాశివారిగూడెం గ్రామస్తులు, రైతులు శుక్రవారం నల్లగొండలో ఇరిగేషన్ ఈఈ కార్యాలయంలో సిబ్బందికి వినతి పత్రం అందజేశారు. కార్యక్రమంలో ఎంపీటీసీల ఫోరం జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రజ్ఞాపురం సత్యనారాయణ, ఎస్‌కే సమద్, కోటి, వెంకన్నలు పాల్గొన్నారు.

30లోగా కమిటీలు పూర్తి చేయాలి

నకిరేకల్ : బీజేపీ బూత్ కమిటీలను ఈ నెల 30వ తేదీలోగా పూర్తి చేయాలని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మండల వెంకన్న కోరారు. నకిరేకల్‌లో శుక్రవారం బీజేపీ పట్టణ పదాధికారుల సమావేశంలో ఆయన మాట్లాడారు. పార్టీ పట్టణ అధ్యక్షుడు గర్రె మురళీమోహన్, పందాల సైదులు, బోనగిరి వెంకటేశ్వర్లు, నడికుడి సైదులు, మహేష్‌రెడ్డి, వేణు మాధవ్, నవీన్, యాదగిరి పాల్గొన్నారు.